'ఏం? చెల్లీ!'

[చిన్న కథ]

—'నా పుట్టింటి వంశానికి వాడు ఒక్కడున్నాడు. వాడు ఎంత నీచుడేనా కానీయండి. వాడు నాసహోదరుడు.' అని కంట నీరెట్టుకుంది లలిత—

రచయిత:

జనస్వామి కోదండరామశాస్త్రి

మాటామంచీ ముచ్చటిస్తూ మాటలమధ్యన ఆగి అకాత్తుగా స్ఫురణకువచ్చినట్టుగా 'ఇందాకటినుంచీ చెప్పటం మరిచాను. లలితా! నిన్న సాయంకాలం మీ మామయ్యకు నెల్లూరు రైల్వేస్టేషన్లో మన రంగారావు కన్పించాడట.' అని అంది సుబ్బమ్మ.

'ఎంతకాలానికి విన్నాను, అత్తయ్యా! మా అన్నయ్యనుగురించీ! వాణ్ణి తలుచుకుంటే నాకు ఆపుకోలేని దుఃఖంవొస్తుంది' అంది లలిత కనుకొలుకుల్నుంచి జారుతూన్న జలకణములను చీరెకొంగుతో తుడుచుకుంటూ.

'అవునమ్మా... నీతోడు...నీ పుట్టిల్లు. సగం రక్తాన్ని పంచుకుని పుట్టినవాడు. పెళ్ళిఅయివుంటే యీసరికి నలుగురుపిల్లలతండ్రి ఐ మీనాన్నగారి పేరు మళ్ళీ పైకితీసుకొచ్చేవాడుకాడా? తల్చుకుంటే నాగుండెల్లో ఏమిటోగా వుంటుంది. చిన్నప్పుడు ఆపిల్లవాడు ఎంత బుద్ధిమంతుడుగావుండేవాడూ?' అంది నాలిక విచారంగా చప్పరిస్తో.

'అత్తయ్యా! మా అన్నయ్యని గూర్చిన విశేషాలు యింకా ఏమైనా చెప్పారా? మామయ్య–'

'రాత్రి భోజనంచేస్తూ ఏదో మాటవరసగా యీ ఒక్కమాటా అని వూరుకున్నారు, నేను తరిచి అడగనూలేదు–'

'మామయ్య వచ్చినాక కనుక్కో.'

'అడుగుతాను. ఏంచెప్తారో; ఏమో? ఆపిల్లవాడిపై ఆయనకు అమితకోపం. తన ఆస్తినంతనీ ముంచుకోవడమే గాకుండా, చిన్నప్పట్నుంచీ పెంచిన ప్రేమువల్ల నాలుగువేల అప్పుకు జామీనుంటే దాన్ని తన నెత్తిమీదకేతోసేశాడని...'

'అది వాడు బుద్ధిపూర్వకంగా చేసినపని కాదమ్మా, అత్తయ్యా! చివరకు ఏకొంచెం ఆస్తిమిగిలినా మీ అప్పుకిందకట్టి నమస్కారం పెట్టి వూరుకునేవాడు. తుపానులో వూపిరిపీల్చుకోడానికి వాడికే శక్యం కాకపోయింది.'

'నిజమే. ఆ అప్పులవాళ్ళ బల్లెపుపోట్లకు తాళలేక కోర్టులో దివాలా అన్నాడు. పోనిద్దురూ, మనచేతులలో పెరిగి పెద్దవాడైన ఆ పిల్లవాడు మనసొమ్ము అంతమాత్రమైనా తినడానికి అర్హుడు కాడా అని నేను ఎంతో నచ్చచెపుతూంటాను. కాని అతనిమాట ఎత్తితేసరి ఆయన కస్సు బుస్సులాడుతూంటారు.'

'అదుగో, మామయ్య వస్తున్నారు.' అని అంటూ లలిత గుమ్మానికి పక్కగా తొలిగి నిల్చున్నది.

సుబ్బమభర్త తన చేతికఱ్ఱతో భూమిని బలంగా గుద్దుతూ చరచరా లోపలకు వెళ్ళాడు.

'అత్తయ్యా! అడగవ్వూ?' అన్నది లలిత సుబ్బమ్మకుమాత్రమే వినిపించే కంఠధ్వనిలో.

'ఆగు, ఆగు.' అని చేతులతో సంజ్ఞచేస్తూ సుబ్బమ్మ గదిద్వారంలోకి వొచ్చి నిలబడ్డది. భర్త

షర్టూ, వుత్తరీయమూ తీసి స్టాండు కుతగిలించి ఈజీచైర్లో కూలబడుతూండగా 'అయితే, నిన్న సాయంకాలం మీకు రంగారావు కన్పించాడంటిరికదూ?......'

మాట పూర్తిగాకమునుపే ఆయన అడ్డుతగిలి 'ఊఁ అయితే ...' అనిఅన్నాడు చీత్కారంగా.

'అఁ. ఏమీలేదు. నేను యీమాట అంటేనూ, రక్తస్పర్శ కదూ, లలిత అతన్నిగురించి యింకా ఏమైనా విశేషాలు తెలుసునేమో అడగమని...'

'ఏమో? నాకేం తెలియదు. నెల్లూరుస్టేషన్లో కన్పించి మాట్లాడకుండా పక్కకు తొలిగిపోయాడు. మాట్లాడటానికి ముఖం చెల్లొద్దూ?'

లలిత కళ్ళ కొలుకుల్లో నీరు నిండింది: దుఃఖావేశంతో ఆ లేత ముఖం ఒణికిపోతోంది. 'అత్తయ్యా! వెళుతున్నాను. వారు ఆఫీసునుంచి ఒచ్చేవేళ అయింది' అని కన్నీటిని చేతివేళ్ళతో తుడుచుకుంటూ గుమ్మందాటింది.

'పాపం! వెర్రిపిల్ల. ఎప్పుడూ అతనిమాట చెప్పుకొని కంటనీరెట్టుకుంటుంది.' అంది సుబ్బమ్మ జాలిగా.

'ఎందుకూ కంటనీరు? తన కాపరం తను లక్షణంగా చేసుకోక-'

'ఏంమాటలండీ? అతని విషయమై మీకుమాత్రం విచారంలేదనా? అట్లా మాట్లాడతారుగాని..'

'ఆఁ. వుండి ఏం చెయ్యాడం, అంది రాకపోతే...' ఆయన కంఠస్వరంలోని పదును కరిగిపోయింది. పెంచిన ప్రేమ హృదయంలో పొంగి పొరలింది.

౨

లలితభర్త విస్తరిముందు కూర్చొని భోజనంచేస్తున్నాడు. లలిత అతనికి ఎదురుగా నిల్చొనివుంది. ఆమె హృదయం అన్నయ్యనితల్చుకుంటోంది. కండ్లముందు, నున్నగా అలికి ముగ్గుపెట్టిన నేలపై అన్నయ్యస్వరూపం చిత్రితమై తాండవిస్తోంది. తనని పిలుస్తోంది ఆమధుర కంఠస్వరం 'చెల్లీ!...లలితా!...ఎంతకాలమైందమ్మా నిన్ను చూసి ఒక్కసారి నాదగ్గఱ కూర్చొనివో. అప్పుడే ఎంత పెద్దదానివై పోయావ్.'

'నెయ్యి' అని ఝాంకారింపు,

లలిత, మనసులోని ఆలోచనలిస్తున్న ఆనందంలోనుంచి తెప్పరిల్లుకుని గబగబా అలమరావద్దకు వెళ్ళి వుప్పుతొట్టితీసి భర్త విస్తర్లో పచ్చడికలిపిన అన్నంపై యింతవుప్పు వడ్డించింది.

ప్రాక్తనభారతంలో వాయువిమానాలు

1881 మార్చి మాసపు థియాసాఫిస్టు పత్రికలో కల్నల్ ఆల్కాట్ ప్రాక్తన హిందూదేశంలోని వాయువిమానాల్ని గురించి ఇట్లా వ్రాస్తున్నాడు :

ప్రాచీనకాలపు హిందువులు విమానయానాన్ని, విమానయుద్ధాన్ని ఎరుగుదురు. విమానవిద్యలో వారు కూలంకష ప్రజ్ఞాధురీణులై వుండిరి.

రామాయణంలో పుష్పకవిమాన ప్రస్తావనకలదు. పుష్పకవిమానం కుబేరుడుది. కుబేరుడికి అది బ్రహ్మ ఇచ్చాడు. కుబేరుడివద్దనుంచి దానిని రావణుడు లాక్కున్నాడు. రావణున్ని చంపిన తరవాత రామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా అయోధ్యకు వెళ్ళడానికి దానిని ఉపయోగించాడు. ఆమీద దానిని రామచంద్రుడు కుబేరుడికి తిరిగి ఇచ్చివేశాడు. పుష్పకవిమానానికి రత్నవర్షుకమనే పేరు కూడావుంది. లంకనుంచి బయలుదేరి మధ్యమధ్యను ఆగుతూ ఈవిమానం ఐదు రోజులకు అయోధ్యచెంతగల భరద్వాజాశ్రమానికి చేరింది.

మహాభారతంలో మరియొక వాయువిమాన ప్రస్తావనకలదు. దానిపేరు 'శంభక'. అది సాల్వరాజుది. శంభకవిమానం ఎగిరే పట్టణంగా వర్ణింపబడింది. కృష్ణుడు ఈ విమానాన్ని ద్వారకయుద్ధంలో ధ్వంసంచేశాడు.

వాల్మీకి రామాయణంలో వరుణకుమారులకు, రావణునకు విమానాలతో ఆకాశయుద్ధం జరిగిందని వర్ణింపబడింది. అక్షకుమారుడు, ఇంద్రజిత్తు ఆకాశంమీద వాయురథాల్లో కూర్చుని యుద్ధంచేశారనే వర్ణనకూడా వాల్మీకి రామాయణంలో వుంది.

—Rao Bahadur
R. Krishna Rao Bhonsle

'ఇదేమిటీ! నెయ్యి అడిగితే పుప్పు వేస్తావేం!' అని గర్జన.

'ఆఁ... లేదు...మర్చిపోయాను...' అంటూ గబగబా వెళ్ళి నెయ్యి తీసుకువచ్చి వడ్డన చేసింది.

'కళ్లు అట్లా ఎఱ్ఱగా చింత నిప్పుల్లాగా వున్నాయేం!'

జవాబు లేకపోవడంచూసి 'అసలుకథ ఏమిటే? ఎప్పుడూ ఏమిటో పరధ్యాన్నంగా వుంటావ్?'

'అబ్బే, లేదండీ.' అంది బలవంతంగా చిరునవ్వును కల్పించుకుంటూ.

'నేను ఆఫీసుకెళ్ళిన సమయాల్లో తలుపులు వేసుకుని ఏడుస్తూ కూర్చుంటావా ఏమిటీ?' అన్నాడు సరసంగా చిరునవ్వుతో.

'బాగుంది. ఎందుకూ ఏడవడం? కళ్లు బాగా నలపడంవల్ల ఎఱ్ఱబడ్డాయిగాని—' అందామా, వద్దా అని తటపటాయిస్తో ఛప్పున నోరుజారి అన్నది 'మా అన్నయ నిన్న నెల్లూరులో కన్పించాడట మామయ్యకు.'

ఈమాట వినీ వినడంతోనే అసహ్యించుకుంటూ చిరాకుగా 'ఛస్. వాడిమాట నాముందు ఎత్తకు. వాడికంటె పశువే ఓమాత్రం నయమనిపిస్తుంది.' అని కేక వేస్తూ భోజనం పూర్తిచేశాడు.

3

రంగారావు కనిపించకుండా పోయిన పద్నాలుగు సంవత్సరాలకు కలవుగా, ఆసంవత్సరపు సంక్రాంతి పండుగనాడు అతనివద్దనుంచి పోస్టుద్వారా ఒక పార్సిల్ వచ్చింది లలితకు. అందులో సుమారు పాతికి రూపాయల ఖరీదుగల సిల్కుచీరె, రెండు జరీ అంచుల రెవికలగుడ్డలూ, చీరె మడతలో అయిదు అయిదు రూపాయలనోట్లూ, ఒక చిన్న కాగితపు ముక్కా వున్నాయి. ఆ కాగితవుముక్కలో చక్కని గుండ్రని అక్షరాలతో ఇల్లా వ్రాశి వుంది :

ప్రియమైన చెల్లీ !

నా శుభాశీస్సులు, ఇవి నీ పుట్టింటి కుంకుమరేఖలు.

ఇట్లు,
నీ పుట్టింటి వెలుగు.

రంగారావు ఎడ్రెస్ మాత్రం లేదు. ఏవూళ్ళో పోస్టుచేశాడో చూద్దామన్నా పోస్టుముద్దర అక్షరాలుకూడా తిన్నగా కన్పించడం లేదు.

సంతోషంగా ఆచీరె ధరించి భర్తవైపుకు తిరిగి సంతృప్తి సూచకమైన చిరునవ్వుతో 'చూశారా? మా అన్నయ్య పంపించాడు.' అని అంది.

'ఓహో! ఆ ఇన్‌సాల్‌మెంటు పిటీషనువాడా?' అని చీత్కారించుకోటం చూచి లలిత కొంచెం చిన్నబుచ్చుకుంది.

'మామూలుమాటలేగా' అని అనుకుంటూ ఓ అయిదునిముసములు గడిచిన తర్వాత ఆనందంగా అంగలువేస్తూ మేనమామ ఇంటికి వెళ్ళింది.

'అత్తయ్యా? చూశావా? నా పుట్టింటి పసుపుకుంకుమ.' అని అం

కలలు రాకుండా...

నీకు తరుచు కలలు వస్తాయా ?

కలలు కలగడానికి నిజమైన కారణమేమిటో ఇంతవరకు కనుగొనబడలేదు.

అజీర్ణము, మలబద్ధము మొదలయినవి కలల రాకకు కారణం కావచ్చు.

పక్క బాగా మెత్తగావుండడంవల్ల- అన్నంతినడంతోటే నిద్రపోవడంవల్ల స్వప్నాలు రావచ్చు.

కలలు రాకుండా వుండాలంటే—

రాత్రిభోజనం ఐన రెండుగంటలు దాటితే కాని నిద్రపోకూడదు.

సుళువుగా జీర్ణంకాని పదార్థాలు రాత్రిళ్లు తినకండా వుండాలి.

రాత్రి భోజనం ఐనపిమ్మట కొంత పచారు చేయాలి.

—*Tit-Bits*

ఛాయ

* ఇతర నాటికలు *

మానవ హృదయాన్ని, మానవ నైజాల్ని అతిమనోజ్ఞంగా ప్రదర్శించే నాలుగు నాటికలు.

మూడణాల బిళ్ళలకు ప్రతి.

ఆంధ్రభూమి=వేపేరి=మద్రాసు.

టూ తన అన్నయ్య పంపిన వన్నిటినీ ఆమెకు చూపింది.

'విన్నాను. ఇందాక మార్కెట్‌లో కనిపించి మీ మామయ్యతో మీ ఆయన చెప్పాడట.'

'అత్తయ్యా! మా అన్నయ్య జీవితం కొంచెం తేట పడ్డట్లుంది.'

'అతని కేవమ్మా? విశేషంగా చదువుకున్నవాడు. నానాకాలపు చదువుకూడా కాదు. అవేవో పెద్దపరీక్షలుకూడా ప్యాసైనవాడు.'

'ఎం.ఏ. ఆనర్సు. అత్తయ్యా! వాడి ప్రారబ్ధకర్మం యిల్లావుంది గాని లేకపోతే యీసరికి ఏ కాలేజి ప్రొఫెసరుగానో వుండి మూడు వందలు సంపాదిస్తూ వుండాల్సింది.'

'అదీగాక కవిత్వం రాస్తాడట. పత్రికలు చదివేవాళ్లు చక్కని కథలూ, కవిత్వమూ రాస్తాడని చెప్పుకుంటారు.'

'బొమ్మలుకూడా గీస్తాడట అత్తయ్యా! మొన్న మాపక్కింటి వారి అమ్మాయి చెప్పింది.'

౪

'లలితా? ఏం చేస్తున్నావ్?' అంటూ పక్కింటివారమ్మాయి మంజరి తలుపుచెక్కలు తోసుకుని లోపలకు వచ్చింది.

'ఏం లేదమ్మా, రా. మావారిప్పుడే ఆఫీసుకెళ్లారు.' అంది మంచంపై లేచి కూర్చుని.

'లలితా? యీ పేరు చదువు' అని తన చేతిలోని పుస్తకాన్ని తెరిచి మొదటిపేజీపైనున్న రచయిత నామం చూపింది.

లలితా గబగబా చదివేసింది. 'భాస్వరం రంగారావు' చదవడం పూర్తికాగానే 'ఇదేమిటీ? మా అన్నయ్య' అని ఆశ్చర్యపడ్డది.

'ఊఁ. ఇది చూడూ' అని రెండో పేజీ తిప్పింది మంజరి. ఆ పేజీపై పెద్ద పెద్ద అక్షరాలతో 'అంకితం : నా చెల్లి లలితకు' అని వున్నది. అది ఒక పద్యకావ్యం. కావ్యం పేరు 'సహోదరి'.

మంజరి ఒక్కొక్క పద్యాన్నే చదివి లలితకు వినిపిస్తోంది. లలిత అరమోడ్పు నేత్రాలతో ఆనంద తన్మయురాలై వింటోంది.

తనూ, తన సహోదరీ బాల్యంలో వనముల్లో విహరించడమూ, సెలయేరువద్ద ఆడుకోవడమూ, కోయిలవలె కూయాలని పందెం వేసుకోవడమూ, చందమామను అందుకోవాలని ప్రయత్నించడమూ మొదలుగాగలవి వర్ణింపబడి వున్నాయి ఆపద్యములలో- తనకూ, తన సహోదరికీ మధ్యనగల రక్తస్పర్శమైన వాత్సల్యావారధ వెన్నెల వెలుగులతో పొంగుతూ ప్రవహిస్తోంది ప్రతి పద్యంలోనూ. చివరి పేజీలో కవి తన సహోదరిని సంబోధిస్తూ ఒక గీతం రాశాడు. దాని అర్థం ఇది :

'చెల్లీ! నిన్ను దినమునకు ఒకతడవైనా స్మరించుకుంటాను. నీ కొంటెనవ్వులూ, చిలిపిగంతులూ-

అనుభవ సూక్తులు

నీతో నీ కష్టసుఖాలు మాటలాడేవాడే ఆదర్శప్రాయుడైన స్నేహితుడు.

* * *

నీకు దొరికే అవకాశాలకంటె ఎక్కువ అవకాశాలు కల్పించుకోవడమే జయసంపాదనకు పరమమైనప్రక్రియ.

* * *

మౌనంగా వుండేవాడు విశేషజ్ఞుడై వుంటాడనే భ్రమ చాలా మందికి వుంటుంది.

* * *

ఎద్దువంటి బలంకల మల్లుడు బుద్ధి విషయంలోకూడా ఎద్దువంటివాడే ఔతాడు.

నీ ఆటలూ, పాటలూ- మొదలైన నీ బాల్యచేష్టలు నా మెదడులో ముద్రాంకితములై వున్నాయి. వాటిని తల్చుకున్నంతమాత్రానే నా మనసు సుందరలోకాల్లో పయనిస్తూంటుంది. రోజులు ఎప్పుడూ ఒక్కమాదిరిగా వుండవు. కాలచక్రం చిత్రవిచిత్రంగా నడుస్తూంటుంది...నీ పుట్టింటి ఆశ వదులుకోకమ్మా!'

కావ్యపఠన పూర్తికాగానే మంజరి పక్కకు తిరిగిచూసి 'ఏం లలితా? అల్లా దిగాలుపడి కూర్చున్నావేం?' అని అడిగింది.

'ఏమిటోనమ్మా...మా అన్నయ్య ఎక్కడవున్నాడో కదా! ఒక ఇల్లనీ, వాకిలనీ, భార్యనీ, ఏమీ లేకుండా నిరాధారుడై, గా

లికి ఎత్తుగా ఎగిరే గాలిపటానికైనా దారం అనే ఒక ఆధారం వుంటుందిగాని వాడికి ఏ ఆధారమూ లేదు. వాడు ఒక వింతవ్యక్తి. వాడిముఖం చూస్తూనే లక్ష్మీదేవి దూసుకునిపోయింది, గుండెల్ని కాల్చే కష్టాలూ, జనఘోషా వాణ్ని ఆవరించినై — ఈరోజు ఒకవూరు, రేపు మరోవూరు. ఎల్లుండి ఇంకో గ్రామం— ఈవిధంగా తిరుగుతూ 'సత్రాంభోజనం మఠాంనిద్రా' అన్న నానుడిగా జీవిస్తున్నాడుగామల్లు! అల్లా అయినా నయమే. ఒకరిని అడగడమూ, ఆశ్రయించడమూ, వారితో నమ్రతగా మాట్లాడడమూ వాడిచేతకాదు. వేళకైనా యింత అన్నంపెడితేకద్దూ, లేకపోతే లేదు అనేపద్ధతిలో వాడు. చిన్నప్పుడు ఎంత సుఖంగా పెరిగాడనుకున్నావ్? నాకు అప్పుడూ సుఖమే, ఇప్పుడూ సుఖమే—యీ ఒక్క దిగులుతప్ప. నాకు బోలెడు సంపదవుంది, నాకడుపు పండింది. చక్కని మగబిడ్డ కలిగాడు. ఇక నాకేంతక్కువ? నా పుట్టింటి పరిస్థితి ఇల్లా అధోగతి పాలయిందే అనే ఒక్కదిగులు తప్ప! నేనూ, వాడూ ఒక చోట పెరిగాం. నా పెళ్ళయినతర్వాత కూడా నాఎంగిలి తినేవాడు. వాడి మైనరు వెళ్ళేవరకూ వాడూ, నేనూ ఒక్కరకపు హోదా అనుభవించాం. అక్కణ్నించి మాజీవితాలు భేదించిపోయినై. నా సంపదతో బాటు, నాపిల్లలతో బాటు, వాడిభార్యనీ, పిల్లల్నీ, వాడి సౌఖ్యాన్నికూడా చూసి సంతోషిద్దామనుకున్నా. కాని, భగవంతుడు చెల్లెలికి న్యాయంచేసి అన్నకు అన్యాయంచేశాడు. చెల్లెల్ని గులాబీవనంలోకి విసిరి అన్నను సలసలా కాగే నూనెగుండిగలోకి తోసేశాడు, పుష్పాలు రెండూ మొగ్గలుగా వున్నంతవరకూ ఒకే ఆకులగుంపులో నవ్వుతూ కూర్చుండినై. విచ్చిన తరువాత ఒక పుష్పం శ్రీమంతుని పూజామందిరంలో వాలింది. యింకొక పుష్పం రోడ్డుపైన పాదాలకిందపడి నలిగిపోతోంది...... మానాన్న కోర్టు మునిసిఫ్, ఆయన కడుపునపుట్టిన నాఅన్నయ్య ఫకీర్. దేశంమీద నిరాధారంగా తిరుగుతూన్న నిరాధారుడు...ఘటన ఇల్లా వుంది కాబోలు...వాడు కనిపిస్తే చాలు మంజరీ!...నాఒంటిమీదవున్న ఈ నగలన్నీ యిచ్చేసి ఇల్లూ, వాకిలీ, సంసారమూ ఏర్పరుచుకోమని చెప్తాను. తర్వాత నాభర్తకు నేను నచ్చచెప్పుకుంటాను. ఆయనకోపం నిమిషమాత్రం...' అని చెపుతూ ఆవురుమని ఏడిచింది లలిత.

'నువ్వు ఎప్పుడూ అదేధ్యాసగా వుండి దుఃఖించకు. మీ అన్నయ్య యీవారపు ఒక లాహోరుపత్రికలో గాంధీగారి అహింసా విధానాన్నిగూర్చి ఒక వ్యాసం రాశాడు. ఆ పత్రికా కార్యాలయానికి మీ అన్నయ్య ఎడ్రెస్ తెలియపర్చమని రాస్తాను. నువ్వు దిగులు పడకు' అని చెప్పి మంజరి వెళ్ళిపోయింది.

ఒకమాసంగడచిన తర్వాత ఒకరోజు సాయంకాలం మంజరి పకపకా నవ్వుకుంటూవచ్చి లలితతో ఇల్లాఅన్నది.

'మనం వీపువెనక వస్తువును పెట్టుకుని ఎక్కడో వెతుక్కున్నాం. మీఅన్నయ్య మెద్రాసులోనే వుంటున్నాడట. పూర్తి యడ్రెస్ తెలిసింది.'

లలితభర్త కుర్చీలో కూర్చుని తాంబూలం వేసుకుంటూన్నాడు.

జాన్సన్ మంచిమాటలు

సిగ్గుపడడమనేది ఇంకా కొంచెం ఎక్కడ మిగిలివున్నదో అక్కడ సకాలంలో సుగుణమనేదికూడా లభించవచ్చు.

... ...

ధనము, కాలము జీవితంలో చాలా భారమైనవి. ఎవనికైతే ఆరెండూ తన అక్కరకు మీరివుంటాయో అతడు మర్త్యులందరిలోకి అసౌఖ్యవంతుడు.

... ...

తన్నుతాను ప్రేమించుకోవడంలో గుడ్డితనంకంటె అహంభావం ఎక్కువగా వుంటుంది. అది మన తప్పుల్ని మనకు కనిపించకుండా చేయదుకాని ఇతరులు ఆతప్పుల్ని కనుగొనలేరనే భావాన్ని మనకు కలిగించగలదు.

—*Dr. Johnson*

లలిత ఒక్కొక్క ఆకునే యీనెలు తీసి సున్నంరాచి అతనికి అందిస్తోంది.

'మాఅన్నయ్య మద్రాసులోనే వున్నాడట' అని మెల్లిగా కదల్చింది విషయం.

'ఎక్కడుంటేమాత్రం ఏంలాభం?'

'పోనీండి. ఆలాభం మనకెందుకు కాని, ఒక్కతడవ మనం యిద్దరమూ వెళ్ళివద్దాం.'

'ఎందుకూ?—' అన్నాడు. కోరకోర లాడుతూ.

'ఎందుకా? నేను వాడితోబుట్టువుని గనక, మీరు వాడి బావగారుగనుకా...'

'బాగుంది. చాలాబాగా మాట్లాడుతున్నావే'

'నాపుట్టింటి వంశానికి వాడు ఒక్కడున్నాడు. వాడు ఎంత నీచుడేనా కానీయండి. వాడు నాసహోదరుడు—' అని కంటనీరెట్టుకుంది లలిత.

తాను ముద్దడే ఆ నున్నని చెక్కిళ్లు దుఃఖభారంచే అనురుసూండడము తమాషాగా చూచి తన హృదయంలో వుత్సాహమును రేకెత్తించే ఆసుందరనయనములు నీటితో నిండిపోవడమూ చూసేసరికి అతనిహృదయమును అంటివున్న కాఠిన్యత కరిగిపోయింది.

'సరే దగ్గరేగా చంటివాణ్ని తీసుకుని నువ్వు వెళ్ళిరా.'

౬

'అమ్మగారూ? కాగితంలో రాసివున్న నెంబరుగల మేడ ఇదేనండి' అన్నాడు జట్కావాలా బండీ ఆపుతూ.

'అయితే, అబ్బాయీ! ఒక వుపకారం చేసిపెట్టు. భాస్వరం రంగారావు అనే ఆయన ఇక్కడ వుంటున్నారా అని అడిగిరా లోపలకెళ్ళి' అంది లలిత. జట్కావాలా లోపలకు వెళ్ళి తిరిగొచ్చి 'లేరటండీ, ఆఫీసుకెళ్లారట.' అని చెప్పాడు.

'ఏమాఫీసూ?'

జట్కావాలా మళ్లా లోపలకు వెళ్ళి ఓ అయిదు నిముసముల్లో తిరిగివచ్చి 'లోపలకురమ్మంటున్నారండీ' అన్నాడు.

లలిత చంటిపిల్లవాణ్ని తీసుకుని బండీదిగింది. ఎదుటి గోడపై ఒక నల్లనిబల్ల దానిమీద:

'బి. రంగారావు, ఆర్టు డైరక్టర్ అండ్ జర్నలిస్టు' అనివుంది. లలిత అమితాశ్చర్యంతో లోపలకు వెళ్ళింది ముందు వరండాలో ఒక అందాల పడుచు మారాంపట్టి ఏడుస్తోన్న తనబిడ్డణ్ని సముదాయించుకుంటూ నిల్చున్నది. లలిత వెళ్ళగానే ఆమె 'షూటింగ్ కూడా ప్రారంభించారు. భాశా ఆయన్ని చూసినా మీకు లాభంవుండదేమో?' అని అంది.

ఈ పరిస్థితులేమీ అంతుపట్టక పోతున్నప్పటికీ లలితా కొంచెం తెలివిగా ప్రశ్నించింది, చిన్నగా నవ్వుతూ 'ఏంలాభం అంటారూ?'

'కొత్తగా తీస్తూన్న 'జలజ' అనే సాంఘికఫిల్ములో ఏదైనా చిల్లర క్యారెక్టర్ కొరకు రెడ్డిగారితో సిఫార్సు చెయ్యమని అడగడానికి కదూ మీరొచ్చింది?'

'సిఫార్సేమిటీ? జలజ ఏమిటీ? అసలు యీమేడ ఎవరిదీ?'

ఆయువతి సిగ్గుపడుతూ తన చంకలోని బిడ్డతో 'అబ్బాయ్! మీనాన్న పేరు ఒక్కతడవ చెప్పరా?' అంది. వాడు అంత ఏడుపూ ఒక్కపట్టున మానేసి నోరు బాగా తెరిచి 'లంగారావు' అన్నాడు.

లలితకు మరీ అయోమయంగా వుంది. 'అయితే మీరెవరూ?' అని ఆమె ప్రశ్నించింది. 'నేను వీడి తల్లిని.'

'ఆలంగారావు భాస్వరం రంగారావన్నమాటేనా?'

'అవునండీ.'

వెనకవైపునుంచి బూట్ల చప్పుడు సమీపిస్తోంది.

'అయితే, మానాన్న అవతరించారా?' అని అంటూ ఆయువతి చంకనున్న బిడ్డను గబగబ తనచేతిలోకి తీసుకుని ముద్దెట్టుకుంటోంది.

'ఏం? చెల్లీ!' అని వెనుకవైపునుంచి వాత్సల్యపూరితమైన పలకరింపు.